




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 15 అక్టోబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం



## ముఖ్యమంత్రి జగన్ ను హెచ్చరించిన శంకర్ గౌడ్

శతఘ్ని న్యూస్: తెలంగాణ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చేసిన వ్యాఖ్యలను యావత్ తెలంగాణ తరపున జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ జూబిలీహిల్స్ జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికాముఖంగా తీవ్రంగా మాట్లాడుతూ తీవ్రంగా ఖండిస్తున్నామని, పాలసీల పరంగా ప్రశ్నిస్తుంటే మీరు పెళ్ళిళ్ళ గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, అయినా ఇంకా ఎంత కాలం పెళ్ళిళ్ళ గురించి మాట్లాడుతారని, కేవలం మా అధినేత నేర్పిన సంస్కారంతోనే ఆగుతున్నామని, మేము మీ తాత ముత్తాతల గురించి కూడా మాట్లాడగలమని అంతవరకు తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సంపత్ నాయక్




శతఘ్ని న్యూస్: తెలంగాణ, వైరా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సంపత్ నాయక్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పత్రికాముఖంగా మాట్లాడుతూ చదువుఖోనోడు, చదువు విలువ తెలియని వాడు రాజకీయం చేస్తే వచ్చేవి ఉద్యోగాలు కాదు తిరుగుబాట్లు.నాడు పెత్తందారీ దోపిడీ పాలనతో విసిగి స్వరాష్ట్ర సాధనకై ఎందరో తనువులు చాలించగా... నేడు చేతకాని నిర్లక్ష్యపు అసమర్ధ పాలనలో కొలువలకై కొట్లాడి బలవుతున్న నిరుద్యోగులు ఎందరో. రాచరికపు అవినీతి ముసుగులో మీరు ఆడే వికృత క్రీడకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని, మాకు కావాల్సింది మీరు చెప్పిన (నీళ్ళు – నిధులు) కాదని, అమ్ముడుపోని విద్యతో కూడిన నియామకాలు, ఆత్మగౌరవంతో కూడిన రాజ్యాధికారం, ఖర్చు లేని వైద్యం, నిజమైన ఉపాధి అని, చదువు కోసం, చదువుతో పోరాడి, చదువు ఒడిలో నేలకొరిగిన విధ్యాకుసుమానికి నా కన్నీటి వీడ్కోలు అంటూ ప్రవల్లికకు నివాళులు అర్పించారు.

## జనక్షేమమే జనసేన ధ్యేయం

శతఘ్ని న్యూస్: తెలంగాణ, వనపర్తి, జనసేన పార్టీ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆదేశాల మేరకు గోపాల్ పేట్ మండలంm జయన్న తిరుమలాపురం గ్రామంలో శనివారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్డెమాన్ సాయిబాబా మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న సభ్యులకు కిట్లు అందజేస్తూ క్రియాశీలక సభ్యత్వం యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. జనసేన పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ దానికి గ్రామస్థాయి నుంచి మన వంతు బలోపేతం చేసే కార్యక్రమాల్లో ముందుండాలని, కళ్యాణ్ ఆశయాలను జనాల్లోకి బలంగా తీసుకెళ్లాలని, జనసేన పార్టీని బూత్ స్థాయిలో బలంగా నిర్మింపజేయాలని జనసేన కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వడ్డెమాన్ సాయిబాబా ఉపాధ్యక్షులు విష్ణు, రమేష్, కుర్మయ్య, వెంకటయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## మా మొదటి ఓటు జనసేన కే




శతఘ్ని న్యూస్: తెలంగాణ, హైదరాబాద్: హైదరాబాద్ సిటీ కళాశాల జనసేన విద్యార్థి విభాగం విద్యార్థి నాయకులు తమ మొదటి ఓటు జనసేన గాజు గ్లాసు కె వేస్తాం అని వెల్లడించారు. విద్యార్థుల కోసం జనసేన విద్యార్థి విభాగం పని చేస్తుందని భవిష్యత్తులో జనసేన విద్యార్థి విభాగం మరింత బలంగా ముందుకు వెళ్తుందని, కళాశాలలో చాలా మరమ్మతులు చేయాలని వాటిపై త్వరలో ఒక నివేదిక కూడా సమర్పిస్తాం అని ఆవిరేను వెంకటేష్ నేత (ఏ.వి.ఎం) చెప్పారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ లను ప్రతి ఏటా ఆలస్యం చేస్తున్నారని, తమకి ఇతర రాజకీయ పార్టీలపై నమ్మకం లేదని పవన్ కళ్యాణ్ గారిపై అభిమానం మాత్రమే కాదు నమ్మకం కూడా ఉందని తెలంగాణలో జనసేన ఎక్కడ నుండి పోటీ చేసిన విద్యార్థుల ఓట్లు అత్యధికంగా పడేటట్టు చేస్తాం అని ఏ.వి.ఎం అన్నారు. ఈ ఎన్నికలు ఫలితాలు తారుమారు చేసే సత్తా యువతకి మాత్రమే ఉంది అని ఏవిఎన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గోగులోత్ ధనుష్, మణికంఠ, ఆదిత్య యాదవ్, సూర్యకాంత్ నాయక్, ఆవిరేను వెంకటేష్ నేత, మరి కొద్దీమంది విద్యార్థులు పాల్గొన్నారు.




## రామగుండం జనసేనలో భారీ చేరికలు



శతఘ్ని న్యూస్: తెలంగాణ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచన విధానానికి ఆయన చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై జనసేన పార్టీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ మూల హరీష్ గౌడ్ సమక్షంలో పాలకుర్తి మండలం రామారావు పల్లి గ్రామానికి చెందిన మహిళలు యువకులు పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ మూల హరీష్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసేల వారు కృషి చేయాలన్నారు, 1400 మంది బలిదానాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ రాష్ట్రం ఈరోజు కేవలం ఒక కుటుంబం చేతిలో బందీగా ఉందని వారు తెలియజేశారు దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అంటూ మోసపూరితపైన హామీలు ఇచ్చి కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే ఆ పథకాలు వచ్చాయి అన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన జనసేన పార్టీ కచ్చితంగా పోరాడుతుందని తెలియజేశారు. జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో జనసేన పార్టీని రామగుండం నియోజకవర్గంలో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధ్యక్షుడు బూసా శ్రీనివాస్ వీర మహిళా విభాగం నాయకురాలు కానిగంటి మంగ, రమాటెంకి స్వారూప, కమరా మానస, రామారావు పల్లి గ్రామ నాయకులు బండి సాగర్, పొన్నవెని హరీష్, మేకల శ్రీకాంత్, మధరవేని తిరుపతి, పొన్నవేని మహేష్, కొండ సాజన్, మదారవేని సురేష్, మేకల మహేష్, నిమ్మరజుల మహేష్, పోలు ప్రణీత్, నడెం సాయి, అజయ్, రాకేష్, కేశవ్, శ్రావణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 15 అక్టోబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం







# నా సేన కోసం నా వంతు..!

## ఒక్కసారి ఆలోచించు సైనికా..!

అధినేత బలంగా ప్రజలలోకి వెళ్ళాలంటే పార్టీ ఆర్థికంగా బలపడాలి. పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు లక్ష మంది నెలకు రూపాయలు 100/- డొనేట్ చేస్తే కోటిరూపాయలు అవుతుంది. అధినేత చేస్తున్న మహాయజ్ఞానికి నీ సహకారం చాలా అవసరం.

జనసేన కోసం విరాళాల కార్యక్రమ విధానము మరియు ఉద్దేశ్యం:

1. ప్రస్తుతమున్న ఓటుకు నోటు సంస్కృతి నుంచి ప్రజలే స్వచ్ఛందంగా పార్టీ కోసం ముందుకొచ్చి నోటిచ్చి మరియు ఓటేసే ఒరవడికి నాందిగా...

2. ఈ కార్యక్రమంలో కలిసొచ్చే ప్రతీ జనసైనికుడు, వెచ్చించగలిగినంత మొత్తాన్ని ప్రతీ నెల పార్టీ అకౌంట్ కి

**To Donate: https://janasenaparty.org/donations**

Beneficiary Name: JanaSena Party

Beneficiary Account No:30061010011894

Beneficiary Address : Plot NO-12, Road NO-72, Prashashan Nagar , Jubilee Hills, Hyderabad, Telangana -500033.

Beneficiary Bank Name and Address: Canara Bank, Banjara Hills, Hyderabad

IFSC Code: CNRB0013006

Canara Bank SWIFT Code: SYNBINBB122

పంపించి, విరాళం రశీదు ఈ Facebook JANASENA donors group

Post your Donation Screenshot here:

https://m.facebook.com/groups/276587764898580/?ref=share

మరియు JANASENA donors WhatsApp communityలో మీ అసెంబ్లీ నియోజకవర్గ గ్రూప్‌లో కూడా షేర్ చేయండి. (WhatsApp communityలో చేరడానికి Facebook group admin కి ping చెయ్యండి)

3. ఈ విరాళాల వివరాలన్నిటిని క్రోఢీకరించి ప్రచురించడం జరుగుతుంది. దానివలన ఉపయోగమేమిటంటే,

* ₹100 లు ఇచ్చిన జనసైనికుడికి కూడా ఎంత పెద్దమొత్తంలో తను బాగస్వామో తెలుస్తుంది.
* అదేవిధంగా, నేనిచ్చే తక్కువమొత్తం పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడుతుందిలే అని వదిలేయకుండా, మద్దతు కొనసాగించే విధంగా ప్రోత్సహించడం.
* జనసైనికులందరు కలిసికట్టుగా కృతనిశ్చయంతో పనిచేస్తే దాని ప్రభావమెంతనేది తెలియజేయడము.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ప్రపంచ దేశాల NRI కలయిక
JSP GLOBAL TEAM

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 15 అక్టోబర్ 2023